తనదైన శైలిలో తపియించి నేను
మనసెంతొ పొంగగా మాతృ వాక్కందు

గురువైభవముగూర్చిగొప్పగాచెప్పు
సరళమౌఛందస్సుసరిగామరెంచి

ద్విపదలో పొగడగా దివిజులే చూడు
ద్విపదఛందస్సులోనిసొబగు నెంతొ

గురువు దగ్గరనేర్చు నరునికే చెల్లు
పరవీరు లనుగొట్టు పటిమయంతయును

గురులేని ఖలుఁగెట్లు ఘనతచేకూరు

బరుపైనమాటయది బ్రహ్మాండమందు

సరియైన మాటయౌ సజ్జను లందు

మరిమరిచెప్పంగ మర్యాదతోను

త్యాగరాజెప్పుడో బాగచెప్పెనుగ

గురుమహత్తునుగూర్చిగౌరిరాగమున

గురులేకయెటువంటిగుణికైనగాని

సరియైన జ్ఞానమ్ము స్ఫురియించబోదు

అందముగ గురుడౌ ఆచార్య వాక్కు

ఇందులో సత్యంబు ఎంతైన గలదు

అందుకే సద్గురో యనియార్తితోను

అందరం పాడుదాం ఆనంద మొంద!

ఇష్టదైవం

ఎల్లప్పుడుభజింతునేనీశుమహిమ

ఉల్లముపొంగగన్ స్ఫూరటకైన

కైలాసవాసుని కైవల్యవిభుని

లీలావినోదుత్రిలోచనప్రభును

నాగేంద్రభూషణున్,నరసఖునుతుని

భోగీంద్రజనకుని, యోగీశగురుని

కాశీపురేశ్వరున్ కామభంజనుని

పాశముల్ విడిపించు పతితపావనుని

పరమపావనమూర్తి పరమేశుహరుని

నిరవధిసుఖదాయి నిఖిలాండపతిని

దేవదానవసేత దేవాదిదేవు

పావకాక్షుసకల పంచభూతేశు

మారవైరిభవుని మాతంగవసను

కోరినేపూజింతు గౌరవంబునను

జగములో తనకన్న మగవాడె లేడు
సుగతినిచ్చుటలోన శూరుడీ తడని

వరదాత్రుశంభును ఖరహరప్రియుని
సరగునన్ గావగా మరిమరీ వేడి

నిరతమ్ముధ్యానింతు నే చిత్తమందు
పరితాపములుబాపు సరిలేని దొరను